క్లుప్తంగా

కేజీహెచ్‌లో బాలుడిని పరామర్శించిన డిప్యూటీ సీఎం



బాలుడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్న డిప్యూటీ సీఎం బూడి

మాడుగుల: విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాలుడిని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మంగళవారం పరామర్శించారు. తాటిపర్తి సర్పంచ్ అల్లంగి గౌరీదేవి కుమారుడికి ఇటీవల బైక్ బోల్తా పడి తీవ్ర గాయాలయ్యాయి. ఈ నెల 12వ తేదీన విశాఖ తరలించారు. సమాచారం తెలుసుకున్న ఆయన అక్కడకు వెళ్లి బాలుడి ఆరోగ్యంపై ఆరాతీశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

ఆరోగ్య సూత్రాలపై చిన్నారులకు అవగాహన



చిన్నారులను పరిశీలిస్తున్న వైద్యాధికారి గాయత్రి

గొలుగొండ: అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు విద్యతోపాటు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించాలని కృష్ణాదేవిపేట వైద్యాధికారి గాయత్రి తెలిపారు. మంగళవారం ఆమె కృష్ణాదేవిపేట పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందించడం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అందిస్తుందన్నారు. ఇద్దరు చిన్నారులకు రక్తహీనత ఉన్నందున నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సత్యశ్రీ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మాడుగుల- డి. గొటివాడ రోడ్డు పనులు ప్రారంభం



పనులు పరిశీలిస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు రామధర్మజ, సర్పంచ్ కళావతి

మాడుగుల: స్థానిక దేవి ఆలయం నుంచి డి. గొటివాడ వరకు తాచేరుపై వంతెన నిర్మాణంతోపాటు సీసీరోడ్డు పనులకు రూ.7.40 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులకు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి మంగళవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. దీంతో ఏళ్లనాటి కల నెరవేరిందని 30 గ్రామాల రైతు లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ పట్టణాధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనువాసరావు, వార్డు మెంబరు జవ్వాది వరహాలు, సయ్యపురెడ్డి సత్తిబాబు పాల్గొన్నారు.


తహసీల్దారుకు సత్కారం



తహసీల్దారు సత్యనారాయణకు పూలమొక్క అందిస్తున్న నాయకులు

మాడుగుల రూరల్: తహసీల్దారు టి. సత్యనారాయణను స్థానిక నేతలు మంగళవారం అభినందించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లా నుంచి ఇక్కడకు విచ్చేసి ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను మాడుగుల ఎంపీటీసీ సభ్యురాలు పోలిమేర విజయలక్ష్మి, ఎం.కోడూరు పీఏసీఎస్ మాజీ పర్సన్ ఇన్‌చార్జి పడాల అప్పలనాయుడు, వీఆర్వోల యూనియన్ నాయకులు కాళింగ పెదబాబు, తదితరులు పూలమొక్క అందించి సన్మానించారు.

కాలువలో నాచు తొలగింపు



నాచు తొలగిస్తున్న లష్కర్లు

కె.కోటపాడు: మండలంలోని రైవాడ కెనాల్‌లో నాచు, మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని జీవీఎంసీ లష్కర్లు చేపట్టారు. ఈ పనులను మంగళవారం కొరువాడ-డి.అగ్రహారం గ్రామాల మధ్య కెనాల్ మార్గంలో చేపట్టారు. నీటి అడుగున నాచు, మొక్కలు పెద్ద ఎత్తున పేరుకుపోవడం వల్ల నీటి ప్రవాహ వేగం మందగిస్తోంది. దీంతో జలాశయం నుంచి విశాఖ నగరానికి 50 క్యూసెక్కుల నీటి ప్రవాహంలో అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో నాచు, మొక్కల తొలగింపు పనులను చేపడుతున్నారు.



నాగయ్యపేటలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి వనజ



తాటిపర్తిలో కళ్లద్దాలు అందజేస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ రాజారామ్



గుమ్మడిగొండలో సురక్ష పోస్టరు ఆవిష్కరిస్తున్న అధికారులు

దేశ చరిత్రలో అత్యధిక వైద్య సేవలు

- జగనన్న ఆరోగ్య సురక్షతో ఘనత
- ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



చినపాచిలలో వైద్యం చేస్తున్న ప్రత్యేక వైద్యుడు అశోక్‌కుమార్



చింతపాక వైద్య శిబిరంలో రోగులకు మందులు అందిస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: దేశ చరిత్రలోనే అత్యధిక వైద్య సేవలందించిన రాష్ట్రంగా ఏపీ ఘనత సాధించిందని, జగనన్న ఆరోగ్య సురక్షతో ఇది సాధ్యమైందని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. మంగళవారం తురకలపూడి పీహెచ్‌సీ పరిధి చింతపాకలో జగనన్న ఆరోగ్య సురక్ష -2 వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రమూ ప్రజారోగ్యం కోసం ఇంత శ్రద్ధ తీసుకోలేదన్నారు. మన రాష్ట్రంలోనే జగనన్న కార్పొరేటు వైద్య సేవలందేలా గ్రామాలకు వైద్య సిబ్బందిని పంపించి 105 రకాల వ్యాధులకు వైద్య సేవలు, మందులు ఉచితంగా అందిస్తున్నారన్నారు. మొదటిసారి వైద్య శిబిరాలకు వందలాది మంది రోగులు వచ్చేవారని, ఇప్పుడు రెండో సారి శిబిరాలకు వారి సంఖ్య తగ్గిందన్నారు. దీనివల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడిందన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని రాష్ట్రాల్లో అక్కడ ప్రభుత్వాలు అమలు చేయడానికి చూస్తున్నాయన్నారు. అత్యధికంగా వైద్య సేవలందించినందుకు గిన్నీస్ బుక్ రికార్డులో ఏపీ పేరు నమోదు కానుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. సీతయ్యపేట, చింతపాక, కరక తదితర గ్రామాలకు చెందిన 322 మంది రోగులకు వైద్యులు శ్రీనివాసరావు, అనిల్‌కుమార్, సునీల్‌మాధవ్ వైద్య సేవలు అందించారు. వీరిలో 15 మందిని మెరుగైన వైద్య సేవలకు ఎంపిక చేశారు. ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, జెడ్పీటీసీ దొండా రాంబాబు, పార్టీ మండలాధ్యక్షుడు జోగా కొండబాబు, సర్పంచ్ గొలజాన శ్రీను, ఎంపీడీవో వెంకటాచార్య, నాయకులు వజ్రపు శ్రీను, ముచ్చకర్ల శ్రీను, గోపిశెట్టి శ్రీను, గొంపా అప్పారావు, నాయుడు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాడుగుల: నిరుపేద గిరిజనులకు జగనన్న ఆరోగ్య సురక్ష వరంలా మారిందని ఇన్‌చార్జి ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ తెలిపారు. మంగళవారం తాటిపర్తిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వైద్యాధికారులు సంతోష్‌కుమార్, లీలాప్రసాద్, ప్రసాద్ పాత్రుడు 250 మంది రోగులను పరీక్షించారు. 30 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆప్తాలమిస్టు పల్లేల నాగలక్ష్మి, సీహెచ్‌వో పుష్పమ్మ, వైద్య సిబ్బంది శంకరరావు పాల్గొన్నారు.

చోడవరం: జగన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. గ్రామానికే వైద్య బృందం వచ్చి వైద్య సేవలు చేసి మందులు అందించడంతో రోగులు ఆనందం వ్యక్తం చేశారు. గోవాడలో వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ ఆధ్వర్యంలో ఐదుగురు వైద్యులతో కూడిన బృందం 324 మందికి వైద్య సేవలందించింది. ఈ శిబిరాన్ని ఏఎంసీ చైర్మన్ ఏడువాక సత్యారావు పర్యవేక్షించి అన్ని ఏర్పాట్లు చేశారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఆశయంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో మరింత మెరుగైన వైద్యం అందించాలన్న ఆశయంతో రూ.3 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పరిమితి పెంచారన్నారు.

దేవరాపల్లి: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మంగళవారం నాగయ్యపేటలో దేవరాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డి.వనజ, గైనకాలజిస్టు కల్యాణి, చిల్డ్రన్ స్పెషలిస్టు జె. వాసవి 402 మందిని పరీక్షించా రు. ఉచితంగా మందులు అందజేశారు. ఆప్తాలమిస్టు నవీన 65 మందికి కంటి పరీక్షలు చేశారు. ఎంపీడీవో సిహెచ్.సుబ్బలక్ష్మి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, పంచాయతీ సెక్రటరీలు రెహమ్మాన్, సునీత, ఏఎన్‌ఎం సత్యవతి, నాయకులు వంటాకు శ్రీను, తమటపు శంభునాయుడు పాల్గొన్నారు.

నాతవరం: జగన్న ఆరోగ్య సురక్షతో గ్రామంలోనే ఖరీదైన వైద్యం ఉచితంగా పొందవచ్చని వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ శెట్టి నూకరాజు తెలిపారు. మంగళవారం గుమ్మడిగొండ లో సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. సర్పంచ్ పంచాడ పాపతో కలిసి జగనన్న పోస్టరు ను ఆవిష్కరించారు. 379 మంది రోగులను జనర ల్ డాక్టరు జి.లత, ఆర్థోపెడిక్ డాక్టరు ఎస్.ఎన్. మల్లికార్జునరావు, గునుపూడి పీహెచ్‌సీ వైద్యాధికారి సిహెచ్. అనుషా పరీక్షించి ఉచితంగా మందు లు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి జె. చినబాబు, ఐసీడీఎస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రావికమతం: జగన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మంగళవారం చినపాచిలలో 436 మంది రోగులను చోడవరం సీహెచ్‌సీ గైనిక్ వైద్యనిపుణులు స్మృతి, ప్రత్యేక వెద్య నిపుణుడు అశోక్‌కుమార్, దుర్గాప్రసాద్ పరీక్షించి మందులు పంపిణీ చేశారు. అత్యధికంగా రోగులు హాజరైనప్పటికీ అధికారుల సమన్వయంతో పనిచేశారు. ఎంపీడీవో భానోజీరావు, రావికమతం పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

స్వయంశక్తితో ఎదిగే మహిళ దేశానికే గర్వకారణం

చోడవరం రూరల్: ప్రతి మహిళా స్వయంశక్తితో ఎదిగినపుడే దేశానికి గర్వకారణంగా నిలుస్తారని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్ కమిటీ, ఎన్ఎస్ఎస్ మూడు యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉమన్ ఎంపవర్ కమిటీ కోఆర్డినేటర్ లక్ష్మీమంగమ్మ మాట్లాడుతూ ప్రతీ మహిళ సమాజానికి, కుటుంబానికీ ప్రాధాన్యమిస్తూ దేశాన్ని తన కుటుంబంగా కాపాడుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రత్నభారతి మాట్లాడుతూ నాడు మహిళల పట్ల చూపుతున్న వివక్షను ఎదిరించంలో సరోజినీనాయుడు ముందు వరుసలో నిలిచారన్నారు. వి.అప్పలనాయుడు, సీనియర్ అధ్యాపకుడు రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి మహిళా ఇతర మహిళలను విద్య పట్ల చైతన్యవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని ఉండు అరుణ్‌కుమారిని ఉత్తమ వలంటీర్ బహుమతితో సత్కరించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు డి.మాల్యాద్రి, బి.పిచ్చమ్మ, ఐ.వి.వి.సత్యవతి, సరస్వతి పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు



బోరును ప్రారంభిస్తున్న డీసీసీబీ మాజీ డైరెక్టరు భద్రాచలం

మాకవరపాలెం: గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు డీసీసీబీ మాజీ డైరెక్టర్ పెట్ల భద్రాచలం అన్నారు. రాచపల్లి బీసీ కాలనీలో నూతనంగా నిర్మించిన తాగునీటి బోరును మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీవాసులు తాగునీటి ఇబ్బందులు పడుతుండటంతో రూ.లక్షతో బోరు నిర్మించామన్నారు. కార్యక్రమంలో స్థానికులు, వలంటీర్లు పాల్గొన్నారు.

రూ.2.31 కోట్లతో వడ్డిప-బీబీపట్నం తారురోడ్డు

రోడ్డు పనులకు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శంకుస్థాపన



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎంపీపీ శ్రీనివాసరావు

రోలుగుంట: మండలంలో వడ్డిప నుంచి బీబీపట్నం వరకు తారురోడ్డు నిర్మాణానికి రూ.2.31 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టే పనులకు సర్పంచ్ కర్రి రాము ఆధ్వర్యంలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావుతో కలసి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మంగళవారం శిలాఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. ఇప్పటి వరకూ ఈ మార్గంలో రాళ్ల తేలి వాహన చోదకులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఎం.కె.పట్నం, బి.బి.పట్నం, రత్నంపేట, వడ్డిప పంచాయతీలతోపాటు శివారు గ్రామాల సర్పంచ్‌ల అభ్యర్థన మేరకు విప్ ధర్మశ్రీ కృషితో నాబార్డు నుంచి నిధులు మంజూరయ్యాయి. సర్పంచ్‌లు బర్సింగి నూకాలతల్లి, గరగా విశ్వేశ్వరరావు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీరాముడి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ట్రస్ట్ కమిటీ ప్రతినిధులు

చోడవరం: దుద్దుపాలెం గ్రామం శ్రీరామ నామస్మరణతో మారుమోగింది. గ్రామానికి సమీపంలో మెట్టపై రూ.10 లక్షలతో శ్రీరామ పంచాయత దేవాలయాన్ని నిర్మించేందుకు మంగళవారం భూమి పూజ చేశారు. సీతారామాంజనేయ భజన సేవా కమిటీ, సర్పంచ్ కూర్మదాసు మాలిబాబు పర్యవేక్షణలో ముందుగా వినాయక పూజ, గోపూజ చేసి నాగలితో దున్ని నవధాన్యాలు చల్లి ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. వేదపండితుడు నరేంద్రశర్మ ఆధ్వర్యంలో వేద పండితులు మంత్రోచ్ఛరణ మధ్య భూమిపూజ చేశారు. దుద్దుపాలెం, బుచ్చెయ్యపేట గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముక్కు శివసూర్యప్రసాదరావుశర్మ, కార్యదర్శి డాక్టర్ ఎ.కార్తీకరావు, గొంప అప్పలస్వామి, కోండ్రపాటి నరసింగరావు, వెంకటఅప్పారావు, తులసి సూరి అప్పారావు, శ్రీను తాతబాబు, భీమరాజు, సన్యాశెట్టి పాల్గొన్నారు.

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే..

వీర గంగాలమ్మ ఉత్సవంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎంపీపీ శ్రీనివాసరావు

రోలుగుంట: మండలంలో గిరిజన ప్రాంతాల ఆరాధ్య దైవమైన గంగాలమ్మతల్లి ఉత్సవాన్ని మంగళవారం పెద్దపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానికులతోపాటు ఎం.కె.పట్నం, బి.బి.పట్నం, సింగరాజుపేట, కొరుప్రోలు తదితర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఇక్కడ ఆలయం వద్ద మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారిని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు దర్శించుకున్నారు. అమ్మదయ ఉంటే, అన్నీ ఉన్నట్టేనని, ప్రతి ఒక్కరూ భక్తితత్వం అలవరచుకుని అమ్మ కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా ధర్మశ్రీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ బర్సింగి నూకాలమ్మ, ఎస్సీ సెల్ మండల చైర్మన్ బి.సతీష్, ఎంపీటీసీ నల్లి బోడమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య



శిక్షణలో మాట్లాడుతున్న ఎంఈవో మూర్తి

మాకవరపాలెం: విద్యాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న తరుణంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఎంఈవో పి.ఎస్.ఎన్.మూర్తి సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో డివిజన్ పరిధిలోని మాకవరపాలెం, కోటవురట్ల, రావికమతం, రోలుగుంట, నర్సీపట్నం, నాతవరం, గొలుగొండ మండలాల్లోని ఉన్నత పాఠశాలల హెచ్ఎంలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. డిజిటల్ బోధన, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఎంఈవోతోపాటు రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ శిక్షణ ఇచ్చారు. జిల్లా కో ఆర్డినేటర్ పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే సీఎం లక్ష్యం

- వైఎస్సార్‌సీపీ హయాంలో మహిళలకు అందలం
- మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందాం
- ఆసరా చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే గణేష్



మహిళలకు ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్



సమావేశానికి హాజరైన మహిళలు

నర్సీపట్నం: మహిళా సంక్షేమానికి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆసరా చెక్కుల పంపిణీ బహిరంగ సభ నిర్వహించారు. తొలుత డ్వాక్రా మహిళలతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆసరా నమూనా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా రుణాలను నాలుగు విడతల్లో మాఫీ చేశారన్నారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పావలా వడ్డీకే పొదుపు మహిళలకు రుణాలు అందజేసి లక్షాధికారులను చేయాలనుకుంటే, అదేస్ఫూర్తితో ఆయన తనయుడు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరింత తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, సున్నావడ్డీ, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, ఇళ్ల పట్టాలు వంటి పథకాలను అమలు చేశారన్నారు. నవరత్నాల్లో అగ్ర భాగం మహిళలకు కల్పించారన్నారు. ఈ పథకాల ద్వారా ఏటా ఒక్కో సభ్యురాలికి రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. నియోజకవర్గంలో ఆసరా పథకంలో 55,947 మంది మహిళలకు రూ.159 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. నర్సీపట్నం మండలంలో 7,082 మంది లబ్ధిదారులకు రూ.5.97 కోట్ల రుణాలను నాల్గో విడతలో మాఫీ చేశామన్నారు. రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని కష్టాలున్నా ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ హామీని నెరవేర్చామన్నారు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థల ఏర్పాటు చేసి నేరుగా ప్రభుత్వ సేవలు అందిస్తున్నామన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, పార్టీ మండలాధ్యక్షుడు సుర్ల సత్యనారాయణ, ఎంపీడీవో లింకన్, వైస్ ఎంపీపీలు ఇన్నం రత్నం, తాతబాబు, సర్పంచ్ ఫోరం కన్వీనర్ గొంప కన్నయ్యనాయుడు, సచివాలయ మండల కన్వీనర్ శానపతి వెంకటరత్నం, ఏరియా కోర్డినేటర్ సత్యనారాయణ, ఏపీఎం పార్వతి పాల్గొన్నారు.

ఆసరా సభ ఏర్పాట్ల పరిశీలన

మాకవరపాలెం: వైఎస్సార్ ఆసరా సభ ఏర్పాట్లను ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, ఇన్‌చార్జి ఎంపీడీవో జాన్ లింకన్ మంగళవారం సాయంత్రం పరిశీలించారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ సభ నిర్వహించనున్నారు. ఇక్కడ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, తూర్పుకాపు సంఘ మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, భద్రాచలం, యువజన విభాగం మండల అధ్యక్షుడు పిల్లా శ్రీను పాల్గొన్నారు.

నూతన డైరీ, క్యాలెండర్ల పంపిణీ



నూతన డైరీ, క్యాలెండర్లను పంపిణీ చేస్తున్న నాయకులు

చీడికాడ: వీఆర్వోల సమస్యలు పరిష్కారంలో ముందుంటామని జిల్లా వీఆర్వో సంఘం అధ్యక్షుడు సబ్బవరం త్రినాథ్ తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులకు నూతన డైరీలు, క్యాలెండర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఆర్వో సంఘ నేతలు అనంతరామయ్య, కోడూరి గౌరీశంకర్, గణేష్, మోదినాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవం నేడు

దేవరాపల్లి: కాశీపురం రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక్కడ సీతారాముల విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో భాగంగా ఈ నెల 12 నుంచి పూజాధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రెండో రోజు మంగళవారం యాగాలు, హోమాలు చేశారు. బండారు దేముడునాయుడు, దాసరి మంగునాయుడు, చలుమూరి చంద్రమోహన్, ఆదిరెడ్డి అక్కునాయుడు, ఆదిరెడ్డి వెంకటరావు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

గురుకులంలో ఉత్సాహంగా వీడ్కోలు వేడుక



ప్రిన్సిపాల్ వెంకటరెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న విద్యార్థులు



విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

నర్సీపట్నం: ఎంజేపీ బీసీ బాలుర గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుక ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇక్కడ చదువుకుని పది పరీక్షలు అనంతరం పాఠశాలను విడిచి వెళ్తున్న వారిని సత్కరించుకోవటం మంచి సంప్రదాయమన్నారు. పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చి, తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. ముఖ్య అతిథిగా పాయకరావుపేట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు

మాకవరపాలెం: మండలంలో కొండలఅగ్రహారం, వజ్రగడ, గంగవరం, లచ్చన్నపాలెం, తదితర గ్రామాల్లో 11 పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ మురళీమోహన్‌రావు మంగళవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల వద్ద మౌలిక వసతులపై ఆరా తీశారు. లేని చోట వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చేలా ఆదేశాలిచ్చారు. ఆయన వెంట డీటీ శంకర్, బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

నాతవరం: ఓటు ప్రాముఖ్యత గురించి ప్రతి ఓటరు కనీస అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ ఎస్.రమేష్‌కుమార్ ఎంపీడీవో జె.రాంబాబు తెలిపారు. మంగళవారం నాతవరంలో ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించి అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ పోలుపర్తి పార్థసారథి, డీటీ చైన్లు, ఆర్ఐ హరి, వెలుగు ఏపీఎం మర్రి లక్ష్మి, ఉపాధి ఏపీవో చిన్నారావు, కార్యాలయ జూనియర్ అసిస్టెంటు ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఎం.బెన్నవరం, మర్రిపాలెం నాతవరం పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ఎస్. రమేష్‌కుమార్ తనిఖీలు చేశారు. మౌలిక సదుపాయాల కల్పనపై ఆరాతీశారు.

మాడుగుల రూరల్: తహసీల్దారు టి. సత్యనారాయణ తన కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఓటర్ల వివరాలు, చేర్పులు, మార్పులు గురించి సమీక్షించారు. ఎన్నికల డీటీ రాజా, సీనియర్ సహాయకుడు పూర్ణయ్య, వైఎస్సార్ సీపీ నుంచి పడాల అప్పలనాయుడు, కె. శ్రీధర్, పోలిమేర విజయలక్ష్మి, టీడీపీ నుంచి సూర్యనారాయణరాజు, బీజేపీ నుంచి రాజు పాల్గొన్నారు.